

# ఉద్యోగం వచ్చిందమ్మా!

–పోతుబరి వెంకట రమణ

రాజమ్మ వీధిగుమ్మానికి కానుకొని రోడ్డు వైపు చూస్తోంది. గత ఆరునెలలుగా మొహం చాటేసిన ఆనందం ఇపుడు రెట్టింపుశక్తితో ఆమె మొహాన్నాక్రమించుకొంది.

ఓ రిక్షా వచ్చి యింటిముందాగబోయింది.

'భూషణం' అంటూ గబగబా బయటకు వచ్చిన రాజమ్మ గాలి తీసిన బెలూన్లా అయి వెనక్కి మరలింది.

రిక్షాలోంచి దిగిన వ్యక్తి ప్రక్క యింటిలోనికి వెళ్ళిపోయాడు.

ఇంతలో –

వంటింట్లో ఏదో చప్పుడవడంతో గబగబా అటువైపు నడచింది.

పాయసం మీద మూతను తిరగదోయడానికి ప్రయత్నిస్తున్న పిల్లి మనిషి అలికిడికి కిటికీలోంచి దూకి పారిపోయింది.

* * *

మూత తీసింది రాజమ్మ.

"అమ్మా! ఈ రోజు నా పుట్టినరోజు కదా? మరేంచేసావు?" అపుడే వీధిలోంచి వచ్చిన భూషణం అడిగాడు.

"నీ కిష్టమని పాయసం చేశాన్రా."

"పాయసమే–త్వరగా వడ్డించమ్మా."

"ఏమిటా తొందర ? కాస్త కాళ్ళు కడుక్కొనిరా"

"అలాగే మరి నీ పని కానీయ్" అంటూ త్వరత్వరగా కాళ్ళు కడిగేసుకొని వచ్చి పీట వాల్చుకొని కూచున్నాడు.

"అబ్బ! చాలా బాగా కుదిరిందమ్మా ఇంకొంచెం వెయ్!" కొసరి కొసరి తృప్తిగా తింటున్న భూషణాన్ని తృప్తిగా చూస్తూ వడ్డించ సాగింది రాజమ్మ

"ఇలా అయితే నేనే అంతా లాగిం చేస్తాను! కానీ ఇంక చాల్లే నువ్వు కూడ రుచి చూడు" అంటూ బలవంతంగా తల్లికి తినిపించాడు భూషణం

*　　*　　*

సన్నగా నవ్వుకుంటూ గతంలోంచి బయటపడి మరల వీధిలోకి వచ్చి ఎదురు చూడసాగింది రాజమ్మ

*　　*　　*

ఆ రోజు ఏదో పరీక్షా ఫలితాలు వచ్చి నట్లున్నాయి. అందరూ చుట్టూ మూగి ఆతృతగా పేపరులోకిచూస్తున్నారు. పాసయిన వారి మొహాలు కలువల్లా విచ్చుకుంటుంటే, తప్పినవారి మొహాలు తామరల్లా ముడుచుకు పోతున్నాయి.

ఆ దృశ్యం తదేకంగా చూస్తోందిరాజమ్మ.

"అమ్మా! నేను ఫస్ట్‌క్లాసులో పాసయ్యానమ్మా" గబగబా వచ్చిన భూషణం రాజమ్మ పాదాలనంటి నమస్కరించాడు

"నాకు తెలుసురా నువ్వు పాసవుతావని నువ్వు పాసవకపోతే ఇంకెవరు పాసవుతారు?" గబగబా లోనికి వెళ్ళి ఓ బెల్లంముక్క తెచ్చి నోట్లో పెట్టింది అమితానందంతో.

ఆ రోజంతా ఆ సంతోషాన్ని ఇరుగు పొరుగు వాళ్లతో పంచుకుంది.

అసలు ఆ రోజు నుంచే నిజమైనకష్టాలు ఆరంభ మౌతాయని పాపమా అమ్మకేం తెలుసు?

"భూషణం! ఎలా అయితేనేం నిన్ను పట్టభద్రుని చేయాలన్న మీ నాన్న కోరిక నెరవేర్చగలిగాను. ఏ లోకానున్నా నీ విజయ వార్త తెలిసి తప్పక సంతోషిస్తార్రా." కంటికి అడ్డం పడుతున్న నీటి పొరని చీర చెఱగుతో ఒత్తుకొంది.

"అమ్మా! ఇన్నాళ్ల నీ కష్టం నేటికి ఫలించిందమ్మా. మన అదృష్టంకొద్దీ రిజల్ట్సు పడిన పేపరులోనే కొన్ని ఖాళీల గురించి





నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారాచికిత్సకలదు

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గం నుండి సాయంత్రం 6—30గం వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, గుడివాడ-521301. ఫోన్స్ · 522 & 540.




SHREE BAIDYANATH AYURVED BHAWAN LTD. CALCUTTA

బైద్యనాథ్

చ్యవన్‌ప్రాశ్

స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కార్శ్యం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.




కుటుంబాని కంతటికి
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/CHS/13T

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
7400 TG

తాజా వార్తలకు!
ఆంధ్రపత్రిక దినపత్రిక
చదవండి!

మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయిరి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.


అడ్వర్‌టైజ్ చేసారు. ఇప్పుడే నాటికి అప్లికేషన్స్ పెడతాను.''

గుండెలనిండా ఆశలు నింపుకొని మనసు లోనే ఎన్నో, ఎన్నెన్నో ఊహలల్లుకుంటున్న ఆ తల్లీకొడుకులు ఆ క్షణంలో తాము 'విధి చేతిలో కీలుబొమ్మ'లమని తాత్కాలికంగా మరచిపోయారు.

మరో నెలరోజులకు ఆ పోస్టుకు 'కాల్ లెటర్' వచ్చింది. అపుడే ఉద్యోగం వచ్చేసి నట్లే గాలిలో తేలిపోసాగాడు భూషణం.

ఎంతైనా మొదటి 'కాల్ లెటర్' కదా?

ఇంటర్వ్యూ డేట్ దగ్గరపడుతున్న కొలదీ భూషణంలో టెన్షన్ పెరుగుతోంది. ఈ లోగా ఎవరెవరి దగ్గర నుండో జనరల్ నాలెడ్జి పుస్తకాలు తెచ్చి తిరగేయ సాగాడు లైబ్రరీకెళ్ళి అక్కడ పేపర్లన్నీ 'ఔపోసన' పట్టేయసాగాడు.

మొత్తానికి ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.

రాజమ్మ అక్కడా, అక్కడా అప్పుచేసి ఇచ్చిన నూరు రూపాయలు పట్టుకొని, ఆ తల్లి దీవెనలే 'ఉత్తర దక్షిణాలు'గా చేసుకొని కొండంత ఆశతో పయన మయ్యాడు భూషణం.

ఊహకీ వాస్తవానికీ ఇంతదూరం ?

అది ఈ దేశపు సగటు ఇంటర్వ్యూ! (ఫార్సు ?)

వాస్తవాన్ని పరికించగానే ఆశాహతుడై నాడు భూషణం.

వివరినీ ఏమీచేయలేని నిస్సహాయతతో పైసా అంత మొహం చేసుకొని తిరుగు ప్రయాణ మయ్యాడు భూషణం మొట్ట మొదటిసారిగా ప్రభుత్వాన్ని నిందించుకుంటూ.

"పోనీరా ఇదికాకపోతె దీని బాబు లాంటి దింకో ఉద్యోగం వస్తుంది. నిరాశ చెందకు. ఒకరిద్దరిని చంపితేగానీ డాక్టరు కాలేనట్లే ఒకటి రెండు ఇంటర్వ్యూలకి వెళితేగానీ...''

* * *

'దబ్' మన్న చప్పుడుతో గతంలోంచి ఇహంలోకి వచ్చిన రాజమ్మ గబగబా ఇంట్లోకి వెళ్ళింది.

పుస్తకాన్ని క్రిందకు తోసేసిన ఎలుక రాజమ్మ అలికిడికి పారిపోయింది.

క్రిందపడ్డ పుస్తకాన్ని తిరిగి యధా స్థానంలో పెట్టబోతుండ గా— అందులోంచి జారిపడిందో ఫోటో.

# ఉద్యోగం వచ్చిందమ్మా!

భూషణం కాలేజీలో (క్రికెట్) ఆల్ రౌండర్‌గా ప్రైజ్ పుచ్చుకుంటున్నప్పటి ఫోటో అది.

"అత్తా! ఈ రోజు భూషణం విజృంభించి ఆడేసాడనుకో. చూస్తున్న వాళ్ళంతా అకువ్వాలై పోతుంటే సునాయాసంగా 50 పరుగులు చేసి, బౌలింగుల్లో అవలీలగా 5 వికెట్లు తీసేటప్పటికి... ఇక చూసుకో ప్రిన్సిపాల్ దగ్గర నుండి విద్యార్థుల వరకూ అందరూ భూషణాన్ని ఆకాశానికెత్తేశారనుకో. అలా చూస్తుండు వీడెప్పటికైనా 'కపిల్‌దేవ్'ని మించి పోకపోతే అడుగు.''

రాజు వర్ణిస్తుంటే అంతా తన కళ్ళతో చూసినట్లే సంబరపడిపోతూ భూషణం భవిష్యత్తుని రంగుల్లో ఊహించుకోసాగింది.

* * *

"అత్తా.''

"ఊ.'' తృళ్ళిపడి వర్తమానంలోకి వచ్చింది రాజమ్మ.

"ఏమిటత్తా అంత పరాకు. నాలుగు పిలుపులు పిలుస్తేగానీ పలకలేదు. ఇంతకూ భూషణం వచ్చాడా?''

"ఇంకా రాలేదు రాజూ, ఆ పైవాడి దయవల్ల ఉద్యోగ మయ్యింది ఇక ఆ మూడు ముళ్ళూ కూడా పడిపోతే...''

"ఆఁ... ఆఁ... ఆఁ... అన్ని కలలూ ఒకేసారి కనెయ్యకు మరి. కొంచెం దాచుకో. ఇంకో శుభవార్త — మనవాడ్ని అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్స్ ఎంపిక చేశారుట.''

"చాలా సంతోషం. అన్నట్టు ఈ పూట నువ్వు కూడ ఇక్కడే భోంచేయాలి సుమా.''

"అలాగే మరి బస్సొచ్చే టైమయ్యింది, వెళ్ళి వాడ్ని తీసుకొస్తాను'' అంటూ బస్టాండ్ వైపు నడిచాడు రాజు.

రాజు వెళ్తున్నవైపే చూస్తున్న రాజమ్మ కళ్ళలో భూషణం కదలాడాడు.

* * *

ఆ రోజు...ఆరుమాసాల క్రితం ...

భూషణం భోజనం చేస్తున్న సమయంలో — పోస్ట్‌మేన్ ఓ 'కాల్ లెటర్' ఇచ్చి జారిపోతున్న ఆశను కొంచెం ఎగదోసి పోయాడు.

అప్పటికే 'ఉద్యోగాలవేట'లో విసిగి వేసారి పోయి దాదాపు అవన్నీ 'బోగస్' అనీ,

ఎక్స్చేంజ్ లలో నమోదయిన అభ్యర్థుల కంటి తుడుపుకు ఆడుతున్న నాటకాలనీ నిర్ణయాని కొచ్చేసిన భూషణం ఆ కార్డు వైపు కోపంగా చూసి ఎంగిలి చేత్తోనే చించేయడానికి ఉద్యుక్తుడయ్యాడు.

ఆ క్షణంలో రాజమ్మ కార్డును లాక్కోక పోతే అదిపాటికి ముక్కచెక్కలుగా మారిపోయేదే

“ఏమిటా భూషణం ? రాకరాక ఒక అవకాశం వస్తే ఇలా...”

“హుఁ అవకాశం — ఇలాంటి ‘అవకాశాలు’ ఎన్నిటినో చూసి చూసి మొద్దుబారి పోయిందమ్మా మెదడు. నా తోటి వాళ్లలో రంగడు వ్యవసాయం చేసి, కొండడు మూటలు మోసీ హాయిగా బతుకుతూ తల్లిదండ్రులను సుఖ పెడుతుంటే, ఉన్న మడిచెక్కనీ ‘హారతి’గా చేసుకొని సంపాదించిన ఈ ‘ముష్టి డిగ్రీ’తో అటు వ్యవసాయం చేయలేక ఇటు మూటలు మోయలేక పాతిక సంవత్సరాలు మీదపడ్డా ఇంకా నీ రెక్కల కష్టం మీద బతుకుతున్న నాకు ఇంకెందుకమ్మా ఈబోడి అవకాశాలు?” ఆవేశం అతని ప్రతి మాటలోనూ ద్యోతక మవుతున్నది.

“బాబూ భూషణం ఏమిటా నువ్వనేది? ఇంత చదువూ చదివిన నువ్వనవలసిన మాటలేనా అవి ”

“నువ్విలా పగలనక రాత్రనక రెక్కలు ముక్కలు చేసుకుంటుంటే, ఏమీ చాతకాని వాడిలా ఇంట్లో కూచొని .........” పెల్లుబుకుతున్న దుఃఖం మాటని పూర్తి చేయనివ్వ లేదు.

“మన రాతెలా వుంటే అలా జరుగుతుందిరా ? ఈ ఒక్క అవకాశం ‘వినియోగించుకో, లే ” అంటూ పైటకొంగుతో భూషణం కన్నీళ్లు ఒత్తింది.

* * *

ఎప్పటిలాగే ఇంటర్వ్యూకి వెళ్లాడు భూషణం.

అదికూడా నిరాశనే మిగిల్చింది.

వింతో ఆశతో తను ‘తెచ్చే శుభవార్త’ కోసం ఎదురు చూస్తున్న తల్లి అతని ఊహా పథంలో మెరిసింది ఆ ఊహను భరించ నేనట్లుగా గట్టిగా తలవిదిలించాడు.

“అమ్మా” బాధగా అరచి క్రిందకు చూసాడు.

తనరక్తంతో తడిసి తనవైపే పరిహాసంగా చూస్తుందో త్రుప్పు పట్టిన మేకు. వంగి దాన్ని తీసి పైడు కాలువలోకి విసిరేసాడు కసిగా కాలినుండి రక్తం ధారగా కారుతోంది. ఒకసారి చుట్టూ చూసాడు. ఎదురుగా ఓ ప్రైవేట్ క్లినిక్ ఉంది.

సందేహిస్తూనే రోడ్డుదాటి క్లినిక్ లోకి అడుగుపెట్టాడు. డాక్టర్ చూచి కంపౌండర్ చే డ్రస్సింగ్ చేయించాడు. అతరువాత ప్రిస్క్రిప్షన్ వ్రాస్తూ —

“ఈ ఏ. టి. ఎస్. ఇంజక్షన్ త్వరగా తీసుకోండి. అసలే తుప్పు పట్టిన మేకంటున్నారు. అశ్రద్ధచేస్తే సెప్టిక్ అయి కాలే తీసేయాల్సి వస్తుంది. ” అని ప్రిస్క్రిప్షన్ భూషణం చేతిలో పెట్టాడు

డాక్టర్ మాటలు భూషణంలో పుట్టెడు దుఃఖాన్నీ, ఎనలేని సంతోషాన్నీ ఒకేసారి కలిగించాయి.

రెండ్రోజుల క్రితం రాజు చూపించిన “అడ్వర్టైజ్ మెంట్” కళ్లలో కదులాడుతూ ఆశల చిగుళ్లు పూయిస్తూంది.

వెంటనే ఒకనిశ్చయానికి వచ్చాడు.

నెమ్మదిగా క్లినిక్ నుండి వెలుపలికి వచ్చి ప్రిస్క్రిప్షన్ ను ముక్కలుగాచేసి రోడ్డుమీదకు విసిరేసాడు.

అప్పుడే అటుగా వస్తున్న వాహనం క్రింద పడి నలిగి పోయాయాముక్కలు.

* * *

ఆరోజు రాజమ్మ జీవితంలో ఎన్నడూ చవి చూడని విషాదం పలికించిన రోజు.

వారం రోజుల కితం —

ఇంటర్వ్యూకని వెళ్లిన భూషణం ఇంకా రాలేదేమిటా ? అని కళ్లలో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్న ఆ క్షణంలో అశని పాతంలా వచ్చిందో ఉత్తరం.

అమ్మా ,

ఖాళీ చేతులతో మొహం వేలాడేసుకొని వచ్చి నిన్ను నిరాశ పరచలేను. ఒక వేళ ఉద్యోగం రాకపోతే............ ? ? ?

ఇట్లు
భూషణం.

ఉన్నది మూడు వాక్యాలే అయినా మూడు జన్మలకి సరిపడా విషాదాన్ని నింపాయి రాజమ్మలో.


కాలచక్రంలో ఎన్నెన్నో మార్పులతో ఆరు మాసాలు మురిగి పోయాయి.

మానసిక వ్యథతో కృంగి పోయిన రాజమ్మకు కంటి చూపుబాగా మందగించింది.

ఆ రోజు ఎటువంటి ఉత్తరమైతే ఆమెను విషాదంలోకి నెట్టిందో, మళ్లీ ఈ రోజు అటువంటిదే ఇంకో ఉత్తరం ఆమెలో ఆశల


# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు “వ్యవహారదర్శిని” అనే తెలుగుపుస్తకం చాలాఉపయోగం.అందులో ఏదైనాఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనాఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే,దేనికెవరివద్దఎలాలైసెన్సుతీసుకోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులనిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి. ప్రభుత్వ ఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాదరఖాస్తువ్రాసిపంపుకోవాలి, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలుఎలావ్రాయాలి వాటివివిధ నమూనాలు, అనేకచట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకుఉపయోగపడేలా,తెలిసేలా వ్రాయబడ్డాయి. 300పేజీలపుస్తకం ధర రూ. 12.పోష్టుఖర్చులదనం. దేశసేవప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావు నగరువద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి.పి పోష్టుద్వారా పొందండి



## ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

# ఫ ల శ్రు తి

మనలో చాలమంది రామాయణాన్నీ, భగవద్గీతను పారాయణ చేస్తూ ఉంటారు. ఇది వారి నిత్యకృత్యాలలో ఒకటిగాఉంటుంది. వాటి మహాత్మ్యం వల్లనే వాటికి ఎంతో ప్రాధాన్యం లభించింది. ఆ పారాయణ వల్ల ఎన్నో మేళ్ళు, శుభాలు కలుగుతాయని మన వారి దృఢ విశ్వాసం. ఆ విధంగానే పురాణాలకున్నూ ప్రాముఖ్యం ఉన్నది. పురాణాలలో ఎన్నో గాథలు– నీతులను, క్షేత్ర, తీర్థ మహాత్మ్యాలను, దేవతల ప్రాభవాన్నీ తెలిపేవి ఉంటాయి. ఆయా గాథల చివర – ''దీనిని విన్నవారికి, చదివిన వారికీ, చెప్పిన వారికీ సమస్త పాపాలూ నశించి, గొప్ప పుణ్యం లభిస్తుందనీ, వారి జీవితం సంతోషమయంగా ఉంటుందనీ 'ఫలశ్రుతి' చెప్పబడుతూ ఉంటుంది

ఎన్నో ఘోర కార్యాలు చేసి, పాపాలు మూటకట్టుకొన్న దుర్మార్గులు, దురాచారపరులు, ఆయా క్షేత్రాలను చూచినా,ఆయా తీర్థాలలో స్నానం చేసినా – ఆ పాతకాలన్నీ నశించి, వారు భగవదనుగ్రహానికి పాత్రులు కాగలరనీ, ఎంతో గౌరవం పొందగలరనీ, ఆయా క్షేత్ర మహాత్మ్యాలలోనూ, తీర్థ మహాత్మ్యాలలోనూ చెప్పబడి ఉంటుంది. దానిని బట్టి ఎట్టి ఘోరకృత్యాలు చేసినా, ఒక్కసారి ఆ క్షేత్రానికి పోయి, తీర్థంలో మునిగి, ఆ పాతకాలను పోగొట్టుకొనవచ్చునని కొందరు భ్రాంతిపడవచ్చును. ఆ గాథలు ఆయా క్షేత్ర, తీర్థాలు ప్రాశస్త్యాన్ని తెలుపుటకు చెప్పినవని మాత్రమేనని గ్రహించాలి. ఆయా చోట్లకుపోతే, మనస్సు ప్రశాంతిని పొంది, తాను చేసిన పాపాలకు పశ్చాత్తాపపడి తన ప్రవర్తనను మార్చుకొని ఉత్తమ మార్గంలో ప్రవర్తించగలరనే సంకల్పంతోనే ఆ విధంగా చెప్పబడినట్లు గ్రహించాలి. అంతేకాని, అన్యాయకార్యాలు చేస్తూ, తీర్థాలలో మునిగి, దేవతల దర్శనం చేసుకుని, ఆ పాపాలు పోగొట్టుకొనవచ్చుననీ, మళ్ళీ అట్టి పాపాలు ఆచరించినా క్షేత్రాలకు పోయి పాప పరిహారం చేసుకోవచ్చుననీ తలుస్తూ, జీవితంలో మార్పులేని వారి పాపాలు పాపాలుగానే ఉండిపోతాయి. వాటికి పరిహారమనేదిఉండదు. మానవులలో సత్ప్రవర్తనను నెలకొల్పడానికే యిట్టి ఫలశ్రుతులు చెప్పబడినవని మాత్రం గ్రహించాలి ●

---

మొగ్గలు తొడిగి ఆనందపు ఫలాలు నింపింది

అమ్మా,

నాకు ఉద్యోగం దొరికింది. వచ్చే13వ తేదీన మన ఊరు వస్తున్నాను.

'భూ ష ణ ం'

బాధలబరువుతో కృంగిపోతున్న రాజమ్మలో ఆ ఉత్తరం 'చిరునవ్వు' మాత్రం తెప్పించ గలిగింది.

*     *     *

''టక్ ......టక్ ...... టక్...... ? దూరంగా విన్పిస్తున్న కర్రల చప్పుడుకు వర్తమానంలోకి వచ్చిన రాజమ్మ అటువైపు దృష్టి సారించింది.

''టక్..... టక్......'' క్రమంగా శబ్దం దగ్గరౌతోంది ఓ వ్యక్తి చంకల్లో కర్రల ఊతతో తనవైపే వస్తున్నాడు.

పరీక్షగా అటువైపు చూడసాగింది. రాజమ్మ.

ఆ వ్యక్తి తిన్నగా వచ్చి రాజమ్మ దగ్గరగా నిల్చున్నాడు.

''ఎవరు కావాలి బాబూ ?'' ప్రశ్నించ

## ఉద్యోగం వచ్చిందమ్మా !

బోతగా 'స్కైలాబ్' మీద పడబోతున్నట్లుగా తృళ్ళిపడింది

''భూషణం...... '' పిలుపు కాదది ఆర్త(ర్తి) నాదం.

''..... .........''

''ఏమిటిరా... యిది... ఏమైందిరా ?''

'' ఉద్యోగం వచ్చిందమ్మా '' అదే అన్నిటికీ సమాధానం అన్నట్లుగా నెమ్మదిగా చెప్పాడు.

''రా బాబూ కూచో'' అంటూ పాత కుర్చీని వేసి జాగ్రత్తగా కూచుండ బెట్టింది. అయితే ఆమె కళ్లు మాత్రం వర్షిస్తూనే ఉన్నాయి.

''చెప్పరా......ఏమైందో వివరంగా చెప్పరా...... ?

''చెప్పడానికే ముందమ్మా ? ఈ 'అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం' లో కొంత మంది రికమండేషన్ కేండడేట్లు లేని 'చెముడు, వగైరా' ఇత్యాదులు నటించి ఉద్యోగాలు సంపాదిస్తే, ఏ రికమెండేషన్ లేని నేను ఉన్నకాలు.........''

''భూషణం'' 'ఇదీ' అని చెప్పలేని కేక వేశాడు అపుడే బస్టాండ్ నుంచి సరాసరి అక్కడకు వచ్చిన రాజు.

''... .....ఎంతపని చేసావురా ? నువ్వు ......బలవంతంగా......చేజేతులా...... ఇలా అవుతావనుకుంటే అసలు నీకా అడ్వర్టైజ్‌మెంట్ చూపే వాడినే కానురా'' తల కొట్టుకుంటూ కంపిత స్వరంతో అన్నాడు రాజు.

''............''

''భూషణం! అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్స్‌కి మనజిల్లా తరఫున నిన్ను ఎంపిక చేసార్రా.'' దాదాపుగా ఏడ్చేస్తూ అన్నాడు రాజు

''బట్, యిట్ ఈజ్ టూ లేట్. అంతేరా మనం కోరుకున్నపుడు దూరంగా ఉండి మురిపిస్తాయి. తీరా అవి మనల్ని కోరుకునే సమయానికి మనం వాటికి అందనంత పారిపోతాం. ఏమిటో జీవితం ? '' నిర్లిప్తంగా అన్నాడు భూషణం శూన్యంలోకిచూస్తూ. ★